# పదచదరంగం

***సమాధానములు పంపుటకు ఆఖరు తేదీ మార్చి 15, 2007.*** **కూర్పు : సుశీ.**

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 1 | | 2 | 3 | ✱ | 4 | | 5 |
| | ✱ | 6 | | 7 | | ✱ | |
| 8 | 9 | | ✱ | 10 | | | |
| ✱ | | ✱ | 11 | | | ✱ | ✱ |
| 12 | | 13 | ✱ | | | 14 | 15 |
| 16 | | | | | ✱ | 17 | |
| 18 | | | ✱ | 19 | 20 | | |
| 21 | | | | ✱ | 22 | | |

## ఆధారములు

**అడ్డం:**

1. డబ్బున్న వారిని ఇతనితో పోల్చడం పరిపాటి. అష్టదిక్పాలకులలో ఒకరు. (4)

4. పూర్వపు రోజులలో ఉపయోగించబడిన ద్రవ్యం. గడ్డిపోచ అని మరొక అర్థం. (3)

6. బి.జె.పి. పార్టీ గుర్తు. బ్రహ్మ ఆసనము. (4)

8. మోసము చెయ్యడాన్ని ఎగతాళి చేస్తూ ' ---కొట్టించడం' అని వాడుతారు. అపసవ్యంగా. (3)

10. యమభటుడు. (4)

11. రామునికి భక్తితో ఫలములను సమర్పించిన పుణ్యాత్మురాలు. (3)

12. పెద్ద అల, శంకరాచార్యులవారి రచన శివానంద---. అపసవ్యంగా. (3)

16. అడ్డదిడ్డంగా. (5)

17. నవగ్రహాలలో అంగారకగ్రహాన్ని --గ్రహం అని, మంగళవారాన్ని -- వారమని కూడా అంటారు. వెనుకనుండి ముందుకి. (2)

18. 6 అడ్డం పూర్ణానుస్వారముతో ముగిస్తూ, 'మ' కు కొమ్ము తగిలించుకుని, వెనుకనుండి ముందుకు (3)

19. పాటలు పాడేవాడు. (4)

21. ఎందుకు అనే ప్రశ్నతో మొదలయ్యే ఓ సుగంధ ద్రవ్యం, చివరి రెండు అక్షరాలు ముందుకు వచ్చి చేరాయి. (4)

22. 'ఆడు-పాడు' లో రెండవ క్రియకు, 'ల' కు కొమ్ముదీర్ఘము తోడయింది. (3)

**నిలువు:**

1. ఎండు కొబ్బరి. (3)

2. వార్త, పిలిపించడాన్ని '---చేయడం' అని కూడా వాడుతాం! క్రమం తప్పింది. (3)

3. కొలను; మయసభలో దుర్యోధనుడు '---'లో పడ్డాడని మీరూ విన్నారు కదా! చివరి అక్షరం పోయి క్రిందనుండి పైకి. (2)

4. మార్పు. అస్తవ్యస్తముగా. (5)

5. వెదురు బద్దలతో కట్టబడినది వాడుకలో ---అయ్యింది. ఇందులో 'త' తీసివేసి, 'కూ' వాడితే 'కూడిక' అవుతుంది. క్రింది నుండి పైకి. (3)

7. 'శృతికి జంట (2)' కూర్చబడినదిగా (కట్టబడినదిగా). (6)

9. వట్టి చేతులు. (6)

12. శత్రువంశం? 'హ' ముందు చేరితే 'విష్ణువంశమే!' అస్తవ్యస్తముగా. (4)

13. గురువు పరోక్షంలో విద్య గరపే వారిని '----'శిష్యులని అంటారు. అస్తవ్యస్తముగా. (4)

14. చాకలివాడు. (4)

15. శకుని కుమారుడు. రెండవ అక్షరం చివరికి చేరింది. (4)

20. చీలిక. క్రింది నుండి పైకి. (2)